19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 02 మార్చి 2025 పేజీలు : 8

## ధర్మపురి

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి

◆సీఎం కు ప్రభుత్వ విప్ అడ్లూరి వినతి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మర్చి 01 :** ధర్మపురి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధు లు సమకూర్చాలని కోరుతూ శనివారం హైదరాబాద్ లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ధర్మపురి నియోజకవర్గంలో పెండింగ్ లో నున్న పలు అభి వృద్ధి పనుల గురించి రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రభుత్వ విప్ అడ్లూరి వివరించారు. దీనికి ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది.





-ముస్లింల పవిత్ర మాసం రంజాన్
-నేటి నుండి ఉపవాస దీక్షలు ప్రారంభం
-దాన ధర్మాల మాసం రంజాన్

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్



**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ మార్చి 1 :** ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసం రంజాన్ మాసం శనివారం నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ప్రారంభమవుతుంది. ఈనెల 2 వ తేదీ నుండి ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయి. నెలరోజులపాటు ఈ ఉపవాస దీక్షలు కొనసాగిన అనంతరం శవ్వాల్ మాసపు నెలవంక కనిపించడంతో రంజాన్ మాసం ముగిసిన మరునాడు ఈద్గాకు వెళ్లి ప్రత్యేక ( నమాజ్) ప్రార్థన చేస్తారు. ఈ రంజాన్ నెల ముస్లీంలకు ఎంతో ప్రత్యేకమైంది. -2లో

## తెలంగాణ రాష్ట్ర

# చరిత్రలోనే రైతులకు అత్యధిక విద్యుత్

◆ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్




**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 01 :** తెలంగాణా రాష్ట్రంలో రై తులకు నిరంతరంగా విద్యుత్ అంద జేస్తున్నామని, రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక విద్యుత్ రైతులకు వినియోగి స్తున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ తెలిపారు. శనివారం హైదరా బాద్ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణలో రైతులు సంతోషంగా ఉన్నారని, దాదాపు 55 లక్షల ఎకరాల్లో రైతు వరి పంట వేశారన్నారు. అత్యధిక 16,600 మెగావాట్ల కు విద్యుత్ డిమాండ్ చేరుకుందని రాష్ట్ర చరిత్రలో ఇది అత్యధికమని తెలిపారు. అధిక ధరలకు విద్యు త్ ను కొనుగోలు చేసి రైతులకు ఇస్తున్నాం. భవిష్యత్తులో విద్యు త్ డిమాండ్ 17,500 మెగావా ట్లకు చేరుకునే అవకాశం ఉందని పేర్కొ న్నారు. అయినప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకుంటోందన్నారు. కరెంటు కోతలతో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క అంగుళం భూమి ఎండిపోలేదు, ఎండల కారణంగా బోర్లలో నీళ్లు అడుగంటి పోవడం వల్లనే అక్కడక్కడ పంటలు ఎండుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు, వాళ్ల పింక్ మీడి యా ప్రభుత్వం పైన తప్పుడు ప్రచారం చేస్తున్నారు, రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, కరువు వచ్చిందని శాడిస్టుల్లా మాట్లడుతు న్నారు. పంటలుఎండిపోవాలని, కరెంటు కోతలు పెట్టాలని బీఆర్ఎస్ నాయకులు 2లో

## విద్యార్థులు కష్టపడి చదివి

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

◆జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి.నారాయణ




**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 1 :** విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి బి. నారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు తమ జీవితంలో వచ్చే చిన్న చిన్న సమస్యలను భరించి, వార్షిక పరీక్షలు మంచిగా రాసి మిమ్మల్ని చదివించిన, మీ తల్లిదం డ్రులకు గొప్ప కానుకగా మీ విజయం ఉండాలని సూచించారు. అలాగే పాఠాలు బోధించిన టీచర్లకు, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకోని రావాలన్నారు. జగిత్యాల జిల్లా ప్రిన్సి పాల్ అసోసియేషన్ అధ్యక్షులు వై. రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుగుదలకు, ఉన్నత స్థానాలకు ఎదగడానికి మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలో అయినా సాధించడానికి చదివే ప్రాధాన్యతమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని అన్నారు. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కె.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివి పరీక్షల విజయం తథ్యం అన్నారు. స్థానిక ఎస్సై ఎస్. సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు 2లో

## ప్రధాని, ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 1 :** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమాహారంగా పేరుగాంచిన మహాకుంభామేళాను ఘనంగా నిర్వహించిన ప్రధాని నరేంద్రమోడీ, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చిత్రపటాలకు శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో భారత్ సురక్ష సమితి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమాహారంగా పేరుగాంచిన మహాకుంభామేళాను ఘనంగా నిర్వహించడం భారతీయ సంస్కృతికి నిదర్శనంగా నిలిచిందన్నారు. అంచనాలను మించిపోయేలా కోట్లాది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించేందుకు తరలివచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు, నాయకులు పుప్పాల సత్యనారాయణ, చిట్ల గంగాధర్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, బాశెట్టి ప్రభాకర్, వేముల దేవరాజం, ఎడమల వెంకట్రెడ్డి, కస్తూరి లక్ష్మారెడ్డి, తునికి అంజన్న, భూమన్న, రవి,గంగారాం, మల్లికార్జున్, దేవన్న, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 01 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ గణేష్ ఇటీవల పక్షవాతంతో అనారోగ్య బాధపడుతుండగా శనివారం వీణవంక గ్రామానికి చెందిన అమృత ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట తదితరులు ఉన్నారు.

## ఏపీఏ జనరల్ మేనేజర్‌కి టీబీజీకేఎస్ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** సింగరేణి సంస్థ అడ్రియాల ప్రాజెక్టు ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మరియు ఆర్జీ3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి ఎల్ పి ఫిట్ సెక్రటరీ దాసరి మల్లేష్ దేవ శ్రీనివాస్ సురేష్ గోపి హరీష్ మణికంఠ శ్రీధర్ వెంకటేష్ క్రాంతి మరియు ఆర్జీ3 అండ్ ఏపీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా సన్మానించడం జరిగినది.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**మొదటి పేజీ తరువాయి...**అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు భవిష్యత్తులో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జగిత్యాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి స్వంతగా పారితోషికం అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు, అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే రైతులకు అత్యధిక విద్యుత్

**మొదటి పేజీ తరువాయి...** కోరుకుంటున్నారు, యూరియా కొరతలేక పోయినారైతుల్లో అపోహాలు కలిగించే ప్రయత్నం చేస్తు న్నారు.కావాలనే పాసు పుస్తకా లు లైన్లలో పెట్టి ఫోటోలు తీసి తమ మీడియాలో ప్రచారం చేస్తున్నారని అడ్లూరి స్పష్టం చేశారు.రాష్ట్రంలో యూరియా కొరత లేదు.. ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందు బాటులో ఉంది, బీఆర్ ఎస్ నాయకుల తప్పుడు ప్రచారంతో రైతులు



ఆందోళనచెందాల్సిన అవసరం లేదన్నారు.రైతు లను కళ్లలో పెట్టుకుని చూసుకు నే ప్రభుత్వం మాది,రైతులకు 23 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదన్నారు.రైతు భరోసా ఎకరానికి 12 వేలకు పెంచాం,వరికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం, రైతు కూలీలకు యేడాది కి 12 వేల రూపాయలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ ఎత్తి వేసిన వ్యవసా య పనిముట్ల సబ్సిడీలను మేం కొనసాగిస్తున్నాం,రైతులకుకష్టంరాకుండా చూసుకునే బాధ్యత మాదని ప్రభుత్వ విప్ అడ్లూరి పేర్కొంటూ ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దని తెలిపారు.


# ఘనంగా ఆర్ఎస్ కె ఫౌండర్ పుట్టినరోజు వేడుకలు


**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి1 :** ఆర్ ఎస్ కే ఫౌండర్ రేండ్ల కుమారస్వామి పుట్టినరోజు వేడుకలు శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన రేండ్ల కుమారస్వామి పుట్టినరోజు వేడుకలకు పలువురు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల చిన్నారుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో రేండ్ల శారదా కుమారస్వామి కి ఛైర్మెన్ రావికంటి గుండయ్య వైస్ చైర్మన్ గుండా శంకరయ్య ప్రథమ ఆలయ అధ్యక్షులు దొంతుల సురేశ్ అర్చకులు వేదాంతం విజయరామ శర్మ సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆర్ఎస్కే ఫౌండేషన్ ద్వారా ఎందరో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం



జరుగుతుంది. దీంతో కుట్టు శిక్షణ మహిళలు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కుమారస్వామికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్







**మొదటి పేజీ తరువాయి...**రమదాన్ లేదా రంజాన్ అనేది పండుగ పేరు కాదు. ఇస్లామిక్ క్యాలెండర్లోని 9వ నెలను రంజాన్ మాసం అని అంటారు. ఈ నెలలోనే ముస్లీంల పవిత్రగ్రంథమైన ఖురాన్ స్వర్గం నుంచి భూమికి వచ్చిందని వాళ్లు బలంగా నమ్ముతారు. మానవత్వానికి అద్దంపట్టే ధర్మ సూత్రాలు ఇస్లాంలో ఉన్నాయి. నమాజ్ దగ్గర నుంచి రోజూ అవలంభించే పద్ధతుల వరకు ఎన్నో మంచి విషయాలను ఇస్లాం నుంచి ఆదర్శంగా తీసుకోవచ్చు. ఈ నేపథ్యంలో రంజాన్ మాసం విశిష్టత, ఉపవాస దీక్ష లాంటి అంశాల గురించి ఇప్పుడు చూద్దాం.

**5 ప్రాథమిక విధులు..**

రంజాన్ మాసంలో ప్రపంచంలోని ప్రతి ముస్లీం ఐదు ప్రాతమిక విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలి. ఇమాన్, నమాజ్, జకాత్, రోజా, హత్ అనే విధులను విధిగా నిర్వహించాలి. ఇమాన్.. భగవంతుడైన అల్లాహ్ పై పూర్తిగా విశ్వాసం ఉంచాలి. నమాజ్.. ఎనిమిదేళ్లు దాటిన వారు విధిగా 5 సార్లు నమాజ్ చేయాలి. రోజా.. ఉపవాసం దీక్ష చేయడం. ఉపవాసాన్ని అరబ్బీలో 'సౌమ్' అని, ఉర్దూ భాషలో 'రోజా' అనీ పిలుస్తారు. ఇస్లాంలో 'రోజా' అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారపానీయాలు సేవించకుండా మనోవాంఛలకు దూరంగా ఉండడం. జకాత్ / సద్కా- తమ స్థోమతను బట్టి నిర్దేశించిన స్థాయిలో దానధర్మాలు చేయడం. కనీసం వార్షిక సంపాదనలో 2/5వ వంతు సాయం చేయాలి. హజ్.. ప్రతి ముస్లిం తమ జీవితంలో ఒక్కసారైనా మక్కాలోని దైవగృహం కాబాను దర్శించాలి. ఈ ఐదింటిలో మొదటి మూడింటి తప్పనిసరిగా ఆచరించాలి. మిగిలిన రెండింటిన ఆర్థిక స్థోమతను బట్టి పాటించాలి.

**2 హజ్ యాత్ర..**

నిర్దేశిత నియమాలను పాటిస్తూ కాబాను దర్శించి పునీతులు కావడమే హజ్ యాత్ర ఆంతర్యం. అయితే, ఆర్థిక స్థోమత, కుటుంబ బాధ్యతల నుంచి విముక్తలైవారా తమ జీవితకాలంలో ఒకసారైనా హజ్‌యాత్ర చేయగలగాలి. హజ్ యాత్ర తప్ప మిగతా నాలుగు అంశాలు ప్రతి ముస్లిం తప్పక పాటించాల్సిందే. వీటిలో రోజా రంజాన్ మాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించే దీక్ష. ముస్లిం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరుస్తుంది. రంజాన్ మాసం గురించి దివ్య ఖురాన్ 2-185 అధ్యాయంలో ఇలా తెలిపింది.

**ఉపవాస దీక్ష ఎందుకు చేస్తారు..**

'పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం అవతరించిన మాసం రంజాన్. మానవులందరికీ ఇది మార్గదర్శకం. రుజు మార్గం చూపి, సత్యాసత్యాలను వేరుచేసే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి కాబట్టి ఆ మాసం అంతా విధిగా ఉపవాస దీక్ష పాటించాలి'. దివ్య ఖురాన్‌ను అందజేసినందుకు, మహమ్మద్‌ను ప్రవక్తగా నియమించినందుకు అల్లాహ్‌కు కృతజ్ఞతను తెలియజేయడానికి ముస్లింలు ఉపవాస దీక్ష పాటిస్తారు. రంజాన్ మాసంలో జకాత్ - సద్కాలు ఎక్కువగా జరుగుతాయి. సహనానికి ప్రతీక రంజాన్ మాసం. దీనికి ప్రతిఫలం స్వర్గం. పరస్పరం సానుభూతి కనబరిచి, ఆగ్రహావేశాలకు లోనుకాకుండా శాంతంగా, దయతో ఉండాల్సిన కాలం.

**ఉపవాస దీక్ష ముఖ్య ఉద్దేశం..**

పవాసదీక్ష అంటే కేవలం ఘన,ద్రవ పదార్థాలకు దూరంగా ఉంటమే కాదు...మన జ్ఞానేంద్రియాలను నియంత్రణలో ఉంచడం. దీక్షలో ఉన్నప్పుడు నోటితో అబద్దాలాడరాదు..చెవుల ద్వారా చెడు వినరాదు...కళ్లతో అశ్లీలం వంటిని చూడరాదు..మనం చేసే ప్రతి చర్య సన్మార్గంలో ఉండే విధంగా చూడటం..నెల రోజుల పాటు ఇలాంటి కఠోర నిమయం పాటించటం వలన.. ఏడాదిలో మిగిలిన 11 నెలలు పవిత్రమైన జీవినాన్ని కొనసాగించేందుకు ప్రేరణ కలుగుతుంది. తద్వారా ఆధ్యాత్మిక జీవనం కొనసాగించేందుకు మార్గం సుగమం అవుతుంది. నెలలో సూర్యోదయం నుంచి సూర్యుడు అస్తమించే వరకు ఘన, ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఉంటారు. దీని వలన స్వయంగా ఆకలి బాధ మనకు తెలుస్తుంది. ఆకలితో అలమటించే పేదవాడి బాధను మనం స్వయంగా అనుభవించడం వలన పేదవాడికి సాయం చేయాలన్న సేవా దృక్పదం మనకు అలవడుతుంది. రంజాన్.. మానవులకు మార్గదర్శకం..

# ఏబీహెచ్ఏ కార్డుల కోసం సీనియర్ సిటీజెన్ల పడిగాపులు

**-సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి1 :** 70 ఏళ్ళు నిండిన సీనియర్లు సిటీజెన్ల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎబి హెచ్ ఏ (ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ అనారోగ్య యోజన )పథకం కార్డుల జారీ కోసం సీనియర్ సిటీజేన్లు పడిగాపులు కాస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీ జేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.శనివారం సంఘం కార్యాలయంలో పలువురు 70 ఏళ్ళు దాటిన సీనియర్ సిటీజేన్స్ విలేకరులతో మాట్లాడారు. ఏ.బి. హెచ్.ఏ.కార్డులు గత నెల రోజులు గా ఆన్ లైన్ లో డౌన్ లోడ్ కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన సీనియర్ సిటీజేన్లకు ఆరోగ్య సలహాలు అనే పుస్తకాన్ని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ దేశంలో 70 ఏళ్ల పై బడిన సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రధాన మంత్రి మోదీ ప్రవేశ పెట్టిన కేంద్ర ఆరోగ్య భీమా పథకం లో 37 లక్షల మంది అర్హులని,రాష్ట్రంలో 14 వేలకు పైగా నమోదు చేసుకున్నారని వివరించారు.కాగా రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కి ఏ.బి.హెచ్.ఏ. అనుసంధానం చేస్తేనే కార్డులు డౌన్ లోడ్ అయ్యి వైద్య సేవలు అందుతాయన్నారు.ఇప్పటికే పొరుగు తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ వైద్య సేవా పథకంతో కేంద్ర పథకాన్ని అనుసంధానం చేసి కార్డులను అందిస్తే వైద్య సేవలు అందుతున్నాయన్నారు. దీనిపై రాజీవ్ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ శివశంకర్ ను తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో కలిసి కోరగా సాంకేతిక సమస్యలను తొలగించి త్వరలోనే కేంద్ర పథకం కార్డులు డౌన్ లోడ్ అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లంవిజయ్, పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, కె.సత్యనారాయణ ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,రాజ్ గోపాల్ చారి,కరుణ, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మల్యాల అధ్యక్షుడు దేవా రెడ్డి,దేవేందర్ రావు, నారాయణ,సంజీవ రావు,గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ ఎక్స్ గ్రేషియా నిధుల విడుదలకు సీఎం ఆదేశం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించిం ది.113 బాధిత కుటుంబాలకు వెంటనే నిధులు విడుదల చేయాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామక్రిష్ణా రావును ఆదేశించినట్లు తెలంగాణ ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఖనిజాభివృద్ధి శాఖ సమీక్ష సందర్భంగా అనిల్ ఈరవత్రి గల్ఫ్ ఎక్స్ గ్రేషియా విషయాన్ని సీఎం దృష్టికి తీసికెళ్లారు. వెంటనే స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిధుల విడుదలకు ఆదేశాలిచ్చారు. శనివారం సాయంత్రం అందిన సమాచారం ప్రకారం జగిత్యాల జిల్లాలో 31, నిజామాబాద్ లో 28, రాజన్న సిరిసిల్లలో8,నిర్మల్‌లో5,కామారెడ్డి, సిద్దిపేట నాలుగు చొప్పున, కరీంనగర్, మంచిర్యాల మూడు చొప్పున, మెదక్ లో రెండు,వరంగల్,హన్మకొండ, పెద్దపల్లి,నల్గొండ, సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాలలో ఒకటి చొప్పున మొత్తం 94 మంది ఖాతాలలో రూ.5 లక్షల చొప్పున సొమ్ము జమ అయినది.గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకునేలా రూ.5 లక్షల పరిహారం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ గౌడ్, అనిల్ ఈరవత్రి, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా. ఆర్.భూపతి రెడ్డి, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడిపల్లి సత్యంతో పాటు సహకరించిన నాయకులు, గల్ఫ్ కార్మిక నాయకులకు టీపీసీసీ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## సృజనాత్మకతను వెలికితీసేందుకే సైన్స్ ఫెయిర్





**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 1 :** విద్యార్థుల్లోని సృజనాత్మ కతను వెలికితీసేందుకే జాతీయ సైన్స్ సందర్భంగా సైన్స్ ఫెయిర్‌ను నిర్వహిం చామని గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సి పల్ అరుంధతి అన్నారు. శనివారం పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించగా విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు.తయారు చేసి ప్రదర్శించారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ను ప్రతి ఏడాది నిర్వహిస్తామని, సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థులను ప్రతిభవంతు లుగా తీర్చి దిద్దుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇంచార్జి సృజన, హైస్కూల్ ఇంచార్జి హేమలత, ప్రైమరీ ఇంచార్జి గీతాంజలి,ఐసి బ్యాచ్ ఇంచార్జి రఫీక్, విద్యార్థులు పాల్గొన్నారు.



## జిల్లాలో రూ.4.25 కోట్లతో 65 వీసీబీల నిర్మాణం



**-ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్**

**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 1 :** జగిత్యాల జిల్లాలో చాలా సబ్ స్టేషన్లలో ఒకే 11కెవి ఫీడర్ బ్రేకర్ పై రెండు అంతకంటే ఎక్కువ ఫీడర్లు ఉండి, ఒక ఫీడర్ లో ఏదైనా అవాంతరం ఏర్పడితే బ్రేకర్ ట్రిప్ కావడం వలన రెండు ఫీడర్లు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుం దని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ అన్నారు. శనివారం నుండి జిల్లాలోని ప్రతి ఫీడర్ కు ఒక అంకితమైన విసిబి నిర్మాణానికి ఎన్పీడీసీఎల్ నడుం బిగించామని, మల్లాపూర్ మండలం రాఘవపేట సెక్షన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామం 33/11కెవి సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన నూతన బ్రేకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 65 కొత్త విసిబిలు, 29 బే-విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టామని, సుమారు 15 పూర్తయ్యే దశలో ఉన్నాయని మిగతా బ్రేకర్లు ఏప్రిల్ 15 వరకు పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. చిట్టాపూర్ లో వినియోగదారులు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరా పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈలు గంగారాం, రవీందర్, ఏడిఈ మనోహర్, ఏఈలు సంతోష్, అజయ్, సిబ్బంది సురేష్, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా విద్యాధికారి కె. రాము**



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, మార్చి 1 :** పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టిజిఎంఎస్ ఇబ్రహీంపట్నం, తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో జగిత్యాలను ప్రథమ స్థానంలో నిలుపాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి. మధు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు

**-ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి**



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 1 :** సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. శనివారం ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలోగల మార్కండేయ ఆలయంలో జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ సూచనలతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను సీఐ రాంనర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని సురక్షితంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరు సిసి కెమెరాల ఏర్పాటులో భాగస్వామ్యులు కావాలని, దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సిస్ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని, నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి సిసి కెమెరాలు ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్ఐ ఉపసాగర్, ఆలయ కమిటి చైర్మన్ పురుషోత్తం, కమిటి సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 1 :** జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షునిగా ఇటీవలే నియమితులైన యాదగిరి బాబును శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు డా.చిట్నేని రఘు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా. చిట్నేని రఘు జిల్లా బిజెపి అధ్యక్షుడు యాదగిరి బాబును శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవలే గీత కార్మిక సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన పూదారి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, డైరెక్టర్లను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కొడితే కొట్టాలిరా,,,,,,మేమే కొట్టాలి,,,,,,,,

**-కలెక్టర్ ఆదేశాలను బేకాతర్ చేస్తున్న వెంకటాపూర్ ఇసుక ట్రాక్టర్ యజమానులు**
**-ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాలకు రెండు వారాలుగా నిలిచిపోయిన ఇసుక**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 01 :** కొడితే కొట్టాలిరా,,,,,,, మేమే కొట్టాలి అంటూ,,,,,,,,,,,,కలెక్టర్ ఆదేశాలను వెంకటాపూర్ ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులు బేకాతర్ చేస్తున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన వెంకటాపూర్ ఇసుక రీచ్ నుండి గత రెండు వారాలుగా ఇసుక తరలింపు నిలిచిపోవడంతో ప్రభుత్వ ప్రైవేటు ఇతరత్రా పనులు నిలిచిపోయి కాంట్రాక్టర్లు ఇంటి యజమానులు ఇతరులు ఇబ్బందులు పడుతున్నారు.ఈజీఎస్ నిధులతో ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట మండలాల్లో జరుగుతున్న సిసి రోడ్డు పనులు ఇసుక లేకపోవడంతో నిలిచిపోయాయి.పంచాయతీరాజ్ అధికారులేమో సిసి రోడ్డు పనులను ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తిచేసి మార్చి 15 వ తేదీ వరకు బిల్లులు తీసుకోవాలని అంటున్నారు.ఇట్టి పనులను పూర్తి చేద్దామంటే ఇసుక లేక పాయే,,,,, పని పూర్తి కాకపోయేనని సిసి రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్న అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టర్లు ఆందోళన చెందుతున్నారు.తలాపుకు సముద్రం పెట్టుకొని దప్పికకు ఏడ్చినట్లుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.రోజురోజుకు ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట వీర్నపల్లి మండలాలలో భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో ఈ ప్రాంతంలోని వరి పంటలు ఇప్పటికే ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది దీంతో కలెక్టర్ ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా నారాయణపూర్,రాగట్లపల్లి పదిర అగ్రహారం,ఇసుక రీచ్ లను ఎత్తివేసి వెంకటాపురం ఇసుక రీచ్‌ను కొనసాగిస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రకటించారు, ఇక్కడి నుండే ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట వీర్నపల్లి మండలాలలో ప్రభుత్వ, ప్రైవేటు ఇసుక అవసరాలకు ఇసుకను వినియోగించు కోవాలని కలెక్టర్ సందీప్ కుమార్‌ఝా అధికారులను ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులను ఆదేశించారు.ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులు కలెక్టర్ ఆదేశాలను ధిక్కరిస్తూ వెంకటాపూర్ ఇసుక రీచ్ వద్దకు ఎలాంటి వాహనాలు రాకుండా పోకుండా కందకన్ని తీశారు. దీంతో కందకం వివాదాస్పదమైంది.తమ తమ గ్రామాలలోనీ ఇసుక రీచులను కలెక్టర్ ఎత్తివేయడంతో అగ్రహారం,పదిర, రాగట్లపల్లే నారాయణపురం గ్రామాలకు చెందిన ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులు ఆందోళన చెందుతున్నారు.ప్రభుత్వ ప్రైవేటు ఇసుక అవసరాలకు ఇసుకను తరలిద్దామంటే వెంకటాపురం ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులు వెంకటాపూర్ ఇసుక రీచ్ వద్ద కందకం తీశారని తాము ఎక్కడి నుంచి ఇసుకను తెచ్చేదని వారు ప్రశ్నిస్తున్నారు.గత రెండు వారాల నుండి ఇసుక తరలింపు నిలిచిపోవడంతో ప్రభుత్వ ప్రైవేటు పనులన్నీ నిలిచిపోయాయి.1800 రూపాయలకు ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక అప్పట్లో ఉండగా దాని ధర 3000 రూపాయలు అయ్యింది , ఇప్పటికైనా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి జిల్లా కలెక్టర్తో జిల్లా అధికారులతో మండలాల తాసిల్దారుల తో మాట్లాడి యధావిధిగా ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వ ప్రైవేటు పనులకు ఇసుకను అనుమతించే విధంగా చర్యలు చేపట్టాలనిఎల్లారెడ్డిపేట గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల ప్రజలు కోరుతున్నారు.

# వీరులకు మరణం లేదు

**-జగతి ఉన్నంత కాలం స'జీవంగా జీవించే ఉంటారు**
**-మార్చి 01 మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం**
**-ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 01 :** వీరులకు మరణం లేదని జగతి ఉన్నంత కాలం స'జీవంగా జీవించే ఉంటారని ఎంఆర్‌పిఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ మాదిగ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో మాదిగ జాతికి చెందిన అమరవీరుల ఫోటోలను ముద్రించిన ప్లెక్సీని కట్టి శనివారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు,' త్యాగాలు విలువైనవని.మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు. కళాకారులు డప్పు కొట్టి పాటలు పాడుతూ అలరించారు,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోమారపు శరవిందు జిల్లా అధ్యక్షులు ఖానాపూర్ మాదిగ మాట్లాడుతూ మాదిగ అమర వీరులారా..జాతి త్యాగ ధనులారా..మీ త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదన్నారు.మీ పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదని మీరు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సి వర్గీకరణను సాధించాం.. అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం, సమాజ హితం కోసం మాన్యులు మందకృష్ణ మాదిగ గారి సారధ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం.. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా అందిస్తామన్నారు.యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు ఆర్పిస్తున్నామన్నారు.30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకృష్ణన్న పిలుపు మేరకు శ్రమిం చారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నామన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి నరసయ్య రాజన్నపేట మాజీ సర్పంచ్ ముక్క శంకర్, మాదిగ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు ఎరుపుల దేవయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు మధు జూలపల్లి దేవయ్య మానాల శేఖర్ తాటి పెల్లి నరసయ్య అంతేర్పుల బాలయ్య, రాములు తిరుపతి సోమారపు లక్ష్మణ్,, ఏర్పుల హనుమయ్య నరసయ్య బిపేట రమేష్,దరువు పరషయ్య, సోమరపు అంజయ్య,ప్రశాంత్ ఎల్లయ్య అందే శ్యాముల్ ఖానాపూర్ మల్లయ్య పాల్గొని మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పించారు.

# విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి




**చురకలు ప్రతినిధి కమాన్ మార్చి 1 :** విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబడిన విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం చేయూత అందించాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురవుతున్న విశ్వబ్రాహ్మణుల సమస్యలో పరిష్కరించాలని కోరారు. పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షునిగా ముల్కల గోవర్ధన్ శాస్త్రి, పెద్దపల్లి యూత్ అధ్యక్షుని నియమించారు. సమావేశంలో రాజ్యలక్ష్మి, ప్రసాద్, ఆంజనేయులు, రాజేందర్, నర్సింహా చారి, సాయి చరణ్, వీరా చారి, వైకుంఠ చారి, శ్రీనివాస చారి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయానికి నగదు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 01 :** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేది నుండి నిర్వహిస్తున్న పెద్దమ్మతల్లి జాతరకు రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తిమ్మాపూర్ మాజి ఎంపీపీ సుదగోని శారద లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మాజి వైస్ ఎంపీపీ తుమ్మనపెల్లి శ్రీనివాస్ రావు గార్లని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు గీకూరు మల్లయ్య ఆలయానికి చందా అడగగా 21000/- రూపాయలు శ్రీనివాస్ రావు అందజేశారు, వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్ గారు 10000/- రూపాయలు చందా అందజేశారు వీరితోపాటు రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్,బుర్ర వెంకటేష్ గౌడ్ బీనపల్లి శ్రీనివాస్, సిర్ర సమ్మయ్య, గీకురు రాములు, బీనపల్లి శ్రీనివాస్, కోలకాని వేంకటి, కొలకాని సంపత్, కొలకాని సాయిలు, కొలకాని కొమురయ్య, కొలకాని సాగర్, సిర్ర రాజు, బీనపల్లి పొచమల్లు , బీనపల్లి రాజమల్లు, బీనపల్లి అనీల్, మరియు కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# తైబందిలోలేని వరి పొలాలకు ఆక్రమంగా నీటి వాడకం

**-ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన రైతులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 01 :** ఎల్లారెడ్డిపేట మండలం జక్కుల చెరువు తైబందిలో లేని పంట పొలాలకు ఆక్రమంగా పారకం నీటిని బొప్పాపూర్ గ్రామానికి చెందిన వర్ష బాలయ్య అనే రైతు తన వ్యవసాయ బావిలోకి కాలువ నీళ్లు మళ్లించి రెండు 7.5 విద్యుత్ మోటర్ పెట్టి తైబందీ లోలేని భూములకు నీళ్లు పారిస్తున్నాడు, దీంతో గొల్లపల్లి తైబందీలో ఉన్న పొలాలకు పారకం నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.దీనిపై గొల్లపల్లి రైతులు వెళ్లి అడిగుతే బాలయ్య దురుసుగా ప్రవర్తించాడని రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రిశ్రీనివాస్ రెడ్డి నీటి సంగం అధ్యక్షులు గోగూరి శ్రీనివాసరెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షులు దాసరి గణేష్ ఇరిగేషన్ ఎఇకి వి ఈ విషయంపై ఫిర్యాదు చేశారు.వెంటనే ఆయన స్పందించి బావిలోకి తైబందీ పారకం నీళ్లు వెళ్లకుండా క్లోజ్ చేయించి మరోసారి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని మొదటి తప్పుగా భావించి వదిలి వేసినట్లు ఏ ఈ తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 01 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ గణేష్ ఇటీవల పక్షవాతంతో అనారోగ్య బాధపడుతుండగా శనివారం వీణవంక గ్రామానికి చెందిన అమృత ప్రభాకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారికి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట తదితరులు ఉన్నారు.

# నేడు అజాతశత్రువు మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలు

**-పదవులకే వన్నెతెచ్చిన మహానుభావుడు శ్రీపాదరావు జయంతి**
**-రాష్ట్రవ్యాప్తంగా జరపాలని ప్రభుత్వం నిర్ణయం**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత స్పీకర్ అజాతశత్రువు శ్రీపాదరావు జయంతి వేడుకలు ఆదివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నారు.ఇప్పటికే కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేస్తున్నారు.దీనికి తోడు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా శ్రీపాదరావు జయంతి వేడుకలను నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు మార్చి 2న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని 2024 ఫిబ్రవరి 25న ఉత్తర్వులు జారిచేసింది . మార్చి 2న ఆయన జన్మదిన పురస్కరించుకొని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ గా పని చేశారు. మంథని నియోజక వర్గం కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన మొదటగా సర్పంచ్ గా, సమితి ఉపాధ్యక్షుడిగా,ఎల్ఎంఎల్బి బ్యాంకు చైర్మన్ గా ప్రజాసేవలో నిరంతరం కొనసాగారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిచారు.ఈ ప్రాంతానికి ఎనలేని సేవను ఆయన అందించారు. 1999 ఏప్రిల్ 13 న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేశారు. 1984 ఎన్నికల్లో ఆయనకు కాంగ్రెస్ పార్టీ నుండి ఏమ్మెల్యేగా పోటి చేసే అవకాశం లభించింది. అప్పుడే పురుడు పోసుకున్న తెలుగు దేశం పార్టీ ప్రభావం, ఎన్టిఆర్ ప్రభంజనం ముందు శ్రీపాదరావు విజయం సాదించగలుగుతాడా అనే అంశంపై స్వపార్టీ, విపక్షాల లో చర్చ జరిగింది.తెలుగుదేశం, సంజయ్ విచార మంచ్ మధ్య ఎన్నికల ఒప్పందం కారణంగా మంథని శాసన సభ నియోజకవర్గం నుండి పోటిగా విచార మంచ్ నుండి చంద్రుపట్ల రాజి రెడ్డి పోటీపడ్డారు. వీరిద్దరి మధ్య గట్టి పోటి నెలకొనగా చివరకు శ్రీపాదరావు విజయం సాధించారు. ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసన సభ్యులుగాఎన్నికైన ఆయనకు శాసనసభ స్పీకర్ గా అన్ని పార్టీల మద్దతుతో పదవి నదిష్టించారు. ఆ పదివికి వన్నె తెచ్చారని ఎంతోమంది ప్రముఖులు, రాజకీయా విశ్లేశకులతో ప్రశంసలు పొందారు. ఒకవైపు స్పీకర్ పదవి బాధ్యతతో నిర్వహిస్తునే మరోవైపు తన స్వంత నియోజకవర్గ ప్రజలను మాత్రం మరిచిపోకుండా,మరింత దగ్గరయ్యారు. విమర్శలకు వెరవకుండా, పొగడ్తలను లెక్క చేయకుండా, అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ముందుకు కదిలారు.అజాత శత్రువుగా పేరుపొందిన శ్రీపాదరావును అందరూ బుచ్చి పంతులు అని పిలిచే వారు. తన ప్రజలకు, తన అనుచర వర్గానికి ఆపద సమయంలో ఎల్లప్పుడూ అండగా ఉండేవారు. ఎవరు ఏది అడిగినా కాదనకుండా పనిని చేసి పెట్టే వారిని, ఆయన అందరి మనిషని ఇప్ప టికి ప్రజలు ఆయన సేవలను స్మరించుకుంటారు. న్యాయవాదిగా ఎన్నో విజయం సాధించిన ఆయన, ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజల కోసం పరితపించేవారని, ప్రజా సమస్యల పైన నిత్యం పోరాటం చేసే వారని ఆయన సేవలను మంథని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

**తండ్రి బాటలో తనయులు**
**ఒకరు ప్రత్యక్ష ప్రజా సేవలో....**
**మరొకరు నిత్యం ప్రజలలో**

దివగంత మాజీ స్పీకర్ దుదిల్ల శ్రీపాద రావుకు ఇద్దరు కుమార్తెలు, నలుగురు కుమారులు. వైదేహి, వాణిలు కుమార్తెలు, శ్రీకాంత్, శ్రీనాథ్, తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు కుమారులు. శ్రీపాద రావు రాజకీయ వారసులుగా శ్రీధర్ బాబు అనతి కాలంలో ఎదిగారు. ప్రజాసేవలో తండ్రిని మించిన తనయుడిగా ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. చిన్న కుమారుడు శ్రీనుబాబు తండ్రి పేరు మీద ట్రస్ట్ ప్రారంభం చేసి, నిత్యం ప్రజలకు సేవ చేస్తూ ప్రజల మన్నలు పొందుతున్నారు. దుద్దిళ్ల కుటుంబం నిత్యం ప్రజా సేవలో మమేకమై ఉండడం పట్ల మంథని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం ఆయన జన్మదినం సందర్బంగా మంథనిలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఎత్తిపోథల పథకం ద్వారా సింగసముద్రం చెరువుకు నీటిని నింపాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 01 :**

ఎత్తిపోథల పథకం ద్వారా మల్కపేట రిజర్వాయర్ నుంచి సింగసముద్రం చెరువుకు నీటిని నింపాలని, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు రెడ్డవేణి గోపి అన్నారు.అలాగే రైతులతో కలిసి శనివారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.మల్కపేట రిజర్వాయర్ నుండి సింగసముద్రం చెరువుకు నీరు రాకపోవడంతో పలు గ్రామాల్లో సుమారు 500 ఎకరాల్లో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, మిడ్ మానేరు నుండి మల్కపేట రిజర్వాయర్ కు నీటిని నింపి అక్కడ నుండి సింగసముద్రం చెరువుకు నీటిని వదలాలని భారతీయ జనతా పార్టీ తరుపున వినతి పత్రం సమర్పించామని కలెక్టర్ స్పందించి రెండు మూడు రోజుల్లో నీరు వచ్చే ఏర్పాటు ఛేస్తామన్నారని అన్నారు.వెంటనే నీటిని వదిలి పంటలు ఎండిపోకుండా నీటిని వదలాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తిరుపతిరెడ్డి ఆడెపు రవీ పొన్నాల తిరుపతిరెడ్డి నాగుల శీను రాజిరెడ్డి కార్తీక్ రాజు ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి మండల ఉపాధ్యక్షులు కృష్ణ హరి బీజేవైఎం ఉపాధ్యక్షులు నాంపల్లి ప్రశాంత్ మరియు రైతులు రాజు సంతోష్ మోహన్ రెడ్డి రాములు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఘనంగా 'పొన్నం' పుట్టిన రోజు వేడుకలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 01 :** బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మన్నెంపల్లి మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ పుట్టిన రోజు వేడుకను మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. పొన్నం అభిమానులు, మిత్రులు, అనుచరులు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత?్స పొందుతున్న 100కి ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం మన్నెంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ,గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

**ప్రముఖుల శుభాకాంక్షలు.**

మరోవైపు పొన్నం అనిల్‌గౌడ్‌కు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, సీనియర్




నాయులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగల ఏకనందం, ఇనుకొండ జితేందర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# సైకాలజిస్టులకు నాలుగు రోజుల శిక్షణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధి కోసం ఈనెల 10 నుండి 13వ తేదీ వరకు నాలుగు రోజులపాటు శిక్షణాకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోతుకూరి రాంచందర్, రాష్ట్ర నాయకులు మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని సైకాలజిస్టుల నైపుణ్యాభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. సంఘ సభ్యుల నైపుణ్యాల పెంపుదలకుగాను నిరంతరంగా శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా హైదరాబాద్ లో ఈ నెల 10 నుండి 13వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 'ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (శిక్షకులకు శిక్షణ)' నిర్వహిస్తున్నామన్నారు. నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు ఉభయ తెలుగు రాష్ట్రాల సైకాలజిస్టులు, శిక్షకులు కావాలనుకునే వారు హాజరు కావచ్చన్నారు. శిక్షకులకు అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానం, వైఖరులతో సన్నద్ధం చేయడం, ప్రభావవంతమైన శిక్షణలు అందించేలా తయారు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ నాలుగు రోజుల శిక్షణలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వం, జట్టు నిర్మాణం, ప్రేరణ, నిర్ణయం తీసుకోవడం, సృజనాత్మకత, శిక్షకుడి ముందస్తు సంసిద్ధత, అర్హతలు, ప్రశ్నించే పద్ధతులు, శిక్షకుడి పాత్ర-బాధ్యత, పాఠ్య ప్రణాళిక-ప్రదర్శన, ప్రణాళిక తయారీ, ట్రైనింగ్ ఎయిడ్స్, ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ తదితర అంశాలలో శిక్షణ అందిస్తామని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా స్వీయ అవగాహన పెంపొందించుకోవడం, వ్యక్తిగత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్టులే కాకుండా నాన్-సైకాలజిస్టులు, శిక్షకులుగా ఎదగాలనుకునే ఉత్సాహవంతులు, ప్రొఫెషనల్స్, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్వీయ అభివృద్ధి చెందాలనుకునే వారు హాజరు కావచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు 9533660938 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

# మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 01 :** వీణవంక మండల కేంద్రానికి చెందిన మాజీ జడ్పిటిసి, బీఆర్ఎస్ నాయకులు ఆనందం రాజమల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను శనివారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. మృతి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ జడ్పిటిసి రాజ మల్లయ్య మృతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రేణుక తిరుపతి రెడ్డి, సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ వోరెం భానుచందర్,వోరెం మధు, నీల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 01 :** తిమ్మాపూర్ మోడల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎం. వనజ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారని, ఇట్టి సమావేశంలో పదవ విద్యార్థులు తమకు ఉపాధ్యాయులు, విద్యార్థులతో గల అనుబంధాన్ని, అనుభవాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులకు దిశా నిర్దేశం చేసేలా ఉపన్యసాంచడం జరిగిందని, ఇంకా ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎం వనజ, సీనియర్ పిజిటి అంజయ్య తెలిపారు.

# కాల్వ సుజాత కోలేటి దామోదర్ చిత్రపటాలకు పాలాభిషేకం

**చురకలు విలేఖరి, వెల్గటూర్, మార్చి 01 :**

ఆర్య వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు కు వంద కోట్ల విలువ చేసిఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం ద్వారా ఇప్పించినందుకు ఆర్య వైశ్య ముద్దుబిడ్డ చైర్మన్ కాలువ సుజాత, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు కార్పొరే షన్ చైర్మన్ కోలేటి దామోదర్ ల చిత్రపటాలకు తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామ వివేకానంద కూడలి వద్ద పాలా భిషేకం చేశారు.అనంతరం పండ్లు, స్వీట్లు



పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పేద వైశ్య కుటుం బం ఈగం లావణ్య రాజేందర్ లకు 25 కిలోల బియ్యం, వేయి రూపాయల నగదు అందించడం జరిగింది. వైశ్య కార్పొరేషన్ కు ఐదు ఎకరాల భూమిని సాధించి నిర్మాణానికి కృషిచేసినసుజాత,మారుతికి కృతజ్ఞతలు తెలిపా రు.ఇట్టి కార్పొరేషన్ కు నిధులు సమకూర్చి నిరుపేద ఆర్య వైశ్య కుటుంబాలకు విద్యా,వైద్యం,తో ఉపాధి కల్పించాలని కోరారు.ఒకప్పుడు గ్రామాల్లో వైష్యులు మాత్రమే కిరాణా వ్యాపారాలు చేసే వారని ప్రస్తుతం అన్ని వర్గాల వారు కిరాణా వ్యాపారాలు చేస్తున్నారని దీనితో వైష్యులు పేదలుగా మారారని, పేద వైష్యుల కు ఉపాధి చూపాలని, ఆర్య వైష్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాంసాని రమేష్ గుప్త, రాయంచు సదాశివ్,కటకం భాస్కర్ , రవి కిరణ్ ,గుంత సంతోష్ ,సిరంగి లక్ష్మణ్ ,చెట్ల మునీందర్, ముత్యం శ్రీనివాస్, కాసం చంద్రశేఖర్, ఈగం లావణ్య, రాజేందర్, ఇరుకుల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత, ముస్లిం, బలహీన వర్గాల గొంతుక ఎంఐఎం

**-పాలకులు ఎవరైనా నిగ్గదీసి ప్రశ్నించి, బాధితుల పక్షాన పోరాడేది బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ**

**-ఘనంగా ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-దారుస్సలాంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్ మార్చి 1 :** ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో, దేశంలో కుల, మత, వర్గ, లింగ విభేదాలు సృష్టించి బిజెపి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని, ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో భూమికోసం భుక్తి కోసం పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం పార్లమెంటు వేదికగా గొంతెత్తి ప్రశ్నించేది కేవలం ఎంఐఎం పార్టీ మాత్రమేనని, దేశంలో దళితులకు, ముస్లింలకు, బడుగు బలహీన వర్గాలకు, పీడితులకు, అణగారిన వర్గాలకు అండగా నిలిచి వారి పట్ల జరుగుతున్న దాడులు, దమననీతి, పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను పార్లమెంట్లో నినదించి, పాలకుల మెడలు వంచి, నిగ్గదీసి, బాధితుల పక్షాన నిలిచేది కేవలం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ మాత్రమేనని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నగరంలోని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారుస్సలాంలో గులాం అహ్మద్ హుస్సేన్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంఐఎం జిందాబాద్.. అసదుద్దీన్ ఒవైసీ.. అక్బరుద్దీన్ ఒవైసీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ తమ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ల కృషి ఫలితంగా నేడు దేశ వ్యాప్తంగా ఎంఐఎం పార్టీ విస్తరించిందన్నారు. మహానియులైన దివంగత అబ్దుల్ వాహేద్ ఒవైసీ, సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీలు శ్రమించి, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, పార్టీని త్యాగాల పునాదులపై నిర్మాణం చేశారన్నారు. బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ సారథ్యంలో ఎంఐఎం పార్టీ 14 రాష్ట్రాల్లో విస్తరించడమే వారి పనితీరుకు నిదర్శనమన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో నగరంలో 36 డివిజన్లతో పాటు రూరల్ మండలంలో క్షేత్ర స్థాయిలో ఎంఐఎంను గడప గడపకు తీసుకెళ్లి బూత్ స్థాయిలో బలోపేతం చేశామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా శ్రమించి 25 డివిజన్లను కైవసం చేసుకుంటామని, మున్సిపల్ కార్పోరేషన్ పై ఆకుపచ్చ జెండా ఎగురవేస్తామన్నారు. హైదరాబాద్ ప్రజలకు కరీంనగర్ ఎంఐఎం పార్టీ శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు గులాం అహ్మద్ హుస్సేన్. దేశంలోని పేద, పీడితుల కు అండగా, పార్లమెంట్లో, పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీలలో పాలకుల మెడలు వంచి, గొంతెత్తి నినదించేందుకు, హైదరాబాద్ ప్రజలు అవకాశం కల్పించారూ కాబట్టే, ఆమాత్రం దేశంలో బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్లో లక్షలాది మెజారిటీతో మరోసారి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎంఐఎం అభ్యర్థులను దేశవ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో గెలిపించేందుకు, దళిత, బలహీన వర్గాలు, ముస్లింలు ఒక్కటై, ఎంఐఎంను ఆదరించి అక్కున చేర్చుకొని అండగా నిలవాలని కోరారు. అనంతరం పెద్ద సంఖ్యలో హైదరాబాద్ లో నిర్వహించే పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు ఖమరుద్దీన్, ఆతిన, నాయకులు అలిబాబా, అజర్, మాజీ కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్, షకిలుద్దీన్, షాకిర్ నహ్లి, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు

**-జిల్లా మైనింగ్ ఏ. డి జైసింగ్**



**చురకలు విలేఖరి,జగిత్యాల మార్చి 1 :** జిల్లాలో కంకరగానీ, గ్రానైట్ గానీ అక్రమ రవాణా చేస్తే సహించేది లేదని అలాంటి వారిపై శాఖ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా మైనింగ్ శాఖ ఏ. డి జైసింగ్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయం లో గల 108 రూమ్ నెంబర్ లో గల మైనింగ్ శాఖ జిల్లా కార్యాలయం లో మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్ శ్రీధర్ ఆదేశాల మేరకు జిల్లాలోని కంకర, స్టోన్ క్రషర్ మరియు గ్రానైట్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనింగ్ ఏ. డి జైసింగ్ మాట్లాడుతూ ప్రతి కంకర, గ్రానైట్ రవాణా కు బిల్లులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.బిల్లులు లేకుండా అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు శాఖ తరుపున ఉంటాయని హెచ్చరించారు. పార దర్శకత విధానంలో రవాణా జరిగేలా సంబంధిత యజమానులు సహకరించాలని కోరారు. ఈ సమావేశం లో కార్యాలయ సిబ్బంది తో పాటు జిల్లాలోని స్టోన్ క్రషర్, కంకర మరియు గ్రానైట్ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## సింగరేణి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీ ఆందోళనలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణిరుద్రమదేవి క్రీడప్రంగాణంలో సింగరేణి ఆల్ రిటైర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు అంశాలపై చర్చించి ముఖ్యంగా 11 వ వేజ్బోర్డు సంభందిన పెన్షన్ సవరణ చేయక పోవడం మూలంగా మాజీ కార్మికులు అనేక అవస్థలు గురికావడం జరుగుతుంది. లైఫ్ సర్టిఫికెట్స్ ఇవ్వలేదనే కారణంతో కొన్ని వేల మందికి పెన్షలు నిలిపి వేయడం జరిగింది.త్వరలో 11 వ వెజ్బార్డు పెన్షన్ సవరణ చేయక పోయినట్లతో విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెగోలపు మల్లయ్య,చెక్కల జవహర్, నాయకులు కొలిపాక సత్తయ్య,సియచ్ యాకుబ్, జగదీష్,యండి సలీం,కొండ సమ్మయ్య, చిట్టవెన రాజేశం, రహమతుల్ల,సి యచ్ శ్రీనివాస్, మండల కిష్టయ్య,లింగన్నపేట సత్తయ్య,గట్టయ్య,ఐలయ్య, కొండపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బీర మల్లయ్యపై దాడిని ఖండిస్తున్నాం



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 1 :** రాయికల్ మండలంలోని రామారావు పల్లె కు చెందిన మాజీ సర్పంచ్ బీర మల్లయ్య పై శుక్రవారం సాయంత్రం ఊరి పొలిమేరు లో బ్రిడ్జి వద్ద ముగ్గురు గుర్తు తెలియని దుండగులు దాడి చేయడం శోచనీయమని,అట్టి దాడిని ఖండిస్తున్నామని రాయికల్ మండల యాదవ సంఘం అధ్యక్షులు మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పై దాడి చేసిన వ్యక్తులను, దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైనవి అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి లాల్ చావ్లా రాజేశ్ యాదవ్,మండల నాయకులు రెబ్బాస్ మల్లయ్య యాదవ్,దంటిక రాజేశం యాదవ్,ఆసరి మల్లేష్ యాదవ్,గడ్డం మల్లారెడ్డి యాదవ్,కొమురయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి,వెల్గటూర్, మార్చి 1 :** వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబెడ్కర్ కూడలి వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవ వేడుకలను శనివారం ఎమ్మార్పీఎస్ వెల్గటూర్ ఉమ్మడి మండల అధ్యక్షుడు చెన్న కుమార స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతో మంది మాదిగ జాతి బిడ్డలు అసువులు బాసారనీ గుర్తు చేశారు. వారీ త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణలో కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అరెల్లి అనిల్,రాజేష్, ఓరగంటి నాగేష్, జంగిలి లచ్చయ్య, రమేష్, రేగుంట లింగయ్య, గాజుల రాజయ్య, దావుల శ్రీనివాస్, గసికంటి చిలుకయ్య, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వినయ్ లు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-100% ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలి**
**-మార్చ్ 31 లోపు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే 25% రాయితీ పొందవచ్చు**
**-మార్చి 10 నుంచి 15 వరకు గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయాలి**
**-పంచాయతీ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి), మార్చి 01 :** గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ,లేబర్ టర్న్ అవుట్ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై కలెక్టర్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన 685 నూతన మరుగుదొడ్ల పనులకు సంబంధించి నిధులు వచ్చాయని, పంచాయతీ కార్యదర్శులు మార్చి 6లోగా సదర నిధులను వినియోగించుకొని చెల్లింపులు క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1930 మంది క్రమబద్ధీకరణ లేని స్థలాల్లో ఇండ్లను నిర్మించుకున్నారని, మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు డివిజనల్ పంచాయతీ అధికారులు లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ పేమెంట్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 10 నుంచి 15 వరకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్, చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అజాతశత్రువు

# శ్రీపాదరావు జయంతి వేడుకలు

**-ఏర్పాట్లు చేస్తున్న మండల అధ్యక్షుడు వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ అజాతశత్రువు దివంగత శ్రీపాదరావు జయంతి వేడుకలు ఆదివారం జరగనున్నాయి. కమాన్ పూర్ లో జరిగే కార్యక్రమాలను కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు శ్రీపాద రావు విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పూర్వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్, స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతి వేడుకలను మార్చి రెండున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీపాదరావు తనయుడు ప్రస్తుతం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అలాగే మరో తనయుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు మంథని నియోజకవర్గంలో శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాదరావు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వెలువడిన ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లా జిల్లా, మంథని శాసనసభ నియోజకవర్గం పరిధిలోని కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించడానికి అధికార యంత్రాంగం సమాయత్త మవుతున్నారు. మరో ప్రక్క కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీపాదరావు శ్రేయోభిలాషులు జయంతి వేడుకలను నిర్వహించడానికి సన్నద్ధమవుతున్నారు.

# పోరాడే వ్యక్తిని సస్పెండ్ ప్రభుత్వానికి సిగ్గుచేటు

**- కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మల్లన్న పాత్రే కీలకం**
**- బీసీల పాలన వచ్చే వరకు మల్లన్నతో జతకడుతం**
**- సస్పెన్షన్ మీ పతనానికి పునాది ఎండి అఖిల్ పాషా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 01 :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడాన్ని కరీంనగర్ జిల్లా తీర్మాన్ మల్లన్న టీం అధ్యక్షుడు ఎం.డి. అఖిల్ పాషా తీవ్రంగా ఖండించారు. శనివారం కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ వద్ద టీం సభ్యులతో కలిసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక పాత్ర వహించిన తీన్మార్ మల్లన్నను తొలగించడం సరికాదని, అధికార పార్టీలో ఉండి అధికార పార్టీ తప్పులను ప్రశ్నిస్తే సస్పెండ్ చేయడం రేవంత్ రెడ్డికి, రాహుల్ గాంధీ కి సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీయే గనక సరైన పాలన చేసి ఉంటే వారి తప్పులను ఎవరు ప్రశ్నిస్తారని తెలిపారు. తప్పుల తడకగా ఉన్న బీసీ కులఘణన సరైంది కాదని మల్లన్న మార్నింగ్ న్యూస్ లో నిలదీసినందుకే ఇలా చేశారా..? అని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న వ్యక్తి కాదని ఒక శక్తి అని తెలిపారు. మీ పతనానికి మీరే పునాదులు వేసుకున్నారని ఎస్సీ, ఎస్. టి. సి మైనారిటీ కులాలను ఐక్యం చేసి బీసీ నినాదంతో ముందుకు వెళ్లి అభివృద్ధి చేయుట కృషి చేయడానికి మల్లన్న కృషి చేస్తున్నాడని తెలిపారు. గతంలో రావుల రాజ్యం, నేడు రెడ్డిల రాజ్యం నడుస్తున్నదని, రెడ్డిల పాలన అనగదొక్కి బీసీల పాలన వచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ హఫీజ్, బుత్కురి మధు, శ్రీనాథ్, ఉర్సు రాజు, దుర్శెట్టి చందు, బుతం నాగరాజు, శివరాత్రి మోహన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసై

# ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి

**చురకలు విలేకరి, బీర్‌పూర్ మర్చి 01 :** బీర్ పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ తండ్రి పేరు భూమయ్య 42 సంవత్సరాలు ముదిరాజ్ అను వ్యక్తి ప్రతిరోజు త్రాగుతూ ఇంటికి వచ్చేవాడు. అలా త్రాగుడు కు బానిసగా మారి నిన్న ఉదయం 10 గంటలకు ఇంటిలో నుండి బయటకు వెళ్లి వెంటనే 11 గంటలకు ఇంట్లోకి వచ్చి నేను గడ్డి మందు తాగినానని కింద పడిపోగా తన భార్య మరియు ఇంటి పక్కన వారు హాస్పిటల్ కు తీసుకువెళ్లగా నిన్న సాయంత్రం 4 గంటల 50 నిమిషాలకు మృతి చెందినాడని తన భార్య అయిన గుర్రం లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీర్పూర్ ఏఎస్సై రవీందర్ తెలిపినారు.

# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు 5000 అందజేత



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** కమాన్ పూర్ మండలం సిద్ది పల్లె గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు 5000 రూపాయలను మాజీ వార్డు సభ్యుడు బిల్ల కృష్ణ అందజేశారు. ఆదివారం జరిగే అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు జయంతి(2-3-2025) సందర్భంగా సిద్ధిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శాలపల్లి నల్ల పోచమ్మ గుడి ఆవరణలో శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకై,, ఐటీ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు , శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు వీరాభిమాని. మాజీ వార్డ్ మెంబర్ బిల్ల కృష్ణ గ్రామ చత్రపతి శివాజీ యువసేన సభ్యులు మాటేటి శ్రీకాంత్,మాటేటి ఆదిత్య,బిల్ల అంజి లకు 5,001/- రూపాయల విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిల్ల వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ బంగారి మహేష్, ప్రధాన కార్యదర్శి నామని శ్రీకాంత్, యూత్ నాయకులు బిల్ల నరేష్ కుమార్, మోర శ్రవణ్ కుమార్, జాబు సది,చిప్ప రాజ్ కుమార్ చిన్న ,సుంచు పవన్,వోడ్నాల శ్రీకాంత్,పిట్టల అక్షయ్ కుమార్, మాటేటి శ్రీనివాస్, మాటేటి శ్రీనివాస్ చిన్న, చిప్ప శ్రీధర్,తౌటం సాయికుమార్,మబ్బు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే శ్రీపాదరావు జయంతి వేడుకలకు తరలిరండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 1 :** రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఆదివారం రవీంద్ర భారతి లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు శీను బాబుల ఆధ్వర్యంలో జరిగే అజాతశత్రువు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దివంగత శ్రీపాదరావు జయంతి వేడుకలకు భారీ ఎత్తున తరలిరావాలని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు పిలుపునిచ్చారు. సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జ్యోతి ప్రజ్వలన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విశిష్ట అతిథులుగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సభాధ్యక్షులుగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రత్యేక అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తోపాటు




జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి గౌరవాధ్యక్షులు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రవాణా శాఖ మంత్రి పోన్ నెంబర్ ప్రభాకర్ పార్లమెంట్ సభ్యుడు రాజ్యసభ అనిల్ కుమార్ యాదవ్ తెలంగాణ శాసనమండలి సభ్యులు ఎమ్మెస్ ప్రభాకర్ రావు, బల్మూరి వెంకట్ ,భాను ప్రకాష్, శాసనసభ్యులు దానం నాగేందర్, కార్యదర్శి స్మిత సబర్వాల్, సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ అలేఖ్య పుంజాల, తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు జీవీ వెన్నెల, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి, అవార్డు గ్రహీతలు ఆర్ గోవింద హరి బిఎస్ రాములు హాజరవుతారని వైనాల రాజు పేర్కొన్నారు .